తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రా॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
3 మార్చి 2026
పేజీలు - 8
Follow :



## కలెక్టరేట్‌లో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి

**హనుమకొండ ప్రతినిధి మార్చి 2 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ సత్యపాల్ రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జడ్పి సీఈవో శేషాద్రి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కళతప్పిన జాజిరి సంబరాలు

- **జాజిరి ఆటకు నేటి యువత నిరాసక్తత**

**బెల్లంపల్లి, మార్చ్ 2 (జనంసాక్షి) :** తెలంగాణ పల్లెల్లో హోలీ పండగకు ముందు 9 రోజుల పాటు పిల్లలు, యువకులు జాజిరి ఆడుతుండగా, యువతులు, మహిళలు కాముడు ఆడేవారు. కానీ రాను రాను తెలంగాణ పల్లెల్లో జాజిరి, కాముడు ఆటలు గత చరిత్రగా పాఠ్య పుస్తకాల్లో చదవాల్సి వస్తుందేమో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణలో హోలీ పండుగకు ముందు కాముని పున్నమి (హోలీ) నేపథ్యంలో 9 రోజుల పాటు పిల్లలు, పెద్దలు ఆడే సాంప్రదాయ ఆట జాజిరి ఆట. ఇది పల్లెల్లో సంతోషం, సంస్కృతిని ప్రతిబింబిస్తుంది.

వార్త మెయిన్ 7లో



## గిరిజన దర్బార్‌లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

- **ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్ర మిశ్ర**

**ఏటూరు నాగారం, మార్చి 02 (జనం సాక్షి) :** గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్ర మిశ్ర అన్నారు. సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ఆదేశించారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు 10 దరఖాస్తులు డి.జనార్దన్ డిప్యూటి డైరెక్టర్ స్వయంగా గిరిజనులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.సురేష్ బాబు ఎస్.వో(వో.డి), వి.శ్రీనివాస్ ఆఫీస్ మేనేజర్, ఎమ్.కొండల రావు జె.డి.ఎమ్, ఆర్.మహేందర్ ప్రోగ్రాం ఆఫీసర్ డిప్యూటి డి.ఎంహెచ్ఓ, కొమురం ప్రభాకర్ పేసా కో-ఆర్డినేటర్, ఎస్.జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్ఐటిఐ మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

## మహిళలు, చిన్నపిల్లల రక్షణకే తొలి ప్రాధాన్యత

- **కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 02(జనంసాక్షి):** మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీ టీం, ఆంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు, విద్యార్థినిలు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటిజింగ్, షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం, మరోసారి మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహణ, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా 2026 ఫిబ్రవరి నెలలో షీ టీం ద్వారా 54 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించి 19 అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన మరియు రెండు ఎఫ్ ఐ ఆర్ ద్వారా పిటిషన్, నాలుగు రెడ్ హ్యాండెడ్ పిటిషన్, వాట్సప్ ద్వారా రెండు పిటిషన్, తీసుకోవడం జరిగిందని అన్నారు. చిన్నపిల్లలు, మహిళల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందని అన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలి అని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల భద్రత చర్యలు



తీసుకోవాలని అన్నారు. ఎవరైనా మహిళలు, పిల్లలు హరాస్మెంట్ కు గురి అయినట్లు గమనిస్తే పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు షీ టీం లు పనిచేస్తున్నాయని అన్నారు. ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564, కాగజ్ నగర్ డివిజన్ సిటీ నెంబర్8712670565 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

### సహజసిద్ధమైన రంగులతోనే హోళీ సంబరాలు నిర్వహించాలి.

మంగళవారం నిర్వహించుకోనున్న హోళీ పండుగ సందర్భంగా కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ నితికా పంత్ శుభాకాంక్షలు తెలిపారు. హోళీ పండుగను సాంప్రదాయబద్ధంగా, పరస్పర గౌరవంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. హానికరమైన రసాయనిక రంగులు వాడరాదు అని అన్నారు. సహజ రంగులకే ప్రాధాన్యం ఇవ్వాలి అని అన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం నిషేధమని స్పష్టం చేశారు. ప్రజా ప్రదేశాల్లో అవాంఛనీయ ప్రవర్తనకు అనుమతి లేదు అని అన్నారు. ప్రార్థనా మందిరాలు, రహదారులు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వాహనదారులకు ఆటంకం కలిగించవద్దని సూచించారు. మహిళల పట్ల మర్యాద తప్పనిసరి అని ధరించారు. వేధింపులపై కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా షీ టీమ్‌లు ప్రత్యేకంగా మోహరింపు, ప్రధాన కూడళ్లలో నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు, పండుగ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తామని, ఉల్లంఘనలకు ఎలాంటి సడలింపులు ఉండవని హెచ్చరించారు. అతివేగం ప్రమాదకరం అని, యువత అప్రమత్తంగా ఉండాలి అని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా వాహనదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. నీటి ప్రమాదాలపై అప్రమత్తత అవసరం అని అన్నారు. ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లవద్దని, పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు.

## బస్టాండును తనిఖీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 02 (జనంసాక్షి):**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని కాగజ్ నగర్ బస్ స్టాండ్లో కనీస సౌకర్యాలు లేవనే వార్తా కథనాలు వచ్చిన నేపథ్యంలో సోమవారం ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ తో కలిసి కాగజ్ నగర్ బస్టాండ్ మరియు పరిసరాలను తనిఖీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా అక్కడ దుర్గంధం వెదజల్లుతున్న పరిసరాలను, టాయిలెట్లు మరియు కనీస పారిశుధ్యం లేని బస్టాండ్ ఆవరణను చూసి ఆర్టీసీ అధికారులను మందలించడం జరిగింది. వెంటనే పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. బస్టాండ్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు అందిస్తే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. స్వర్గీయ పాల్వాయి పురుషోత్తం రావు ఎమ్మెల్యేగా ఉండగా నిర్మించిన బస్టాండ్లో ఇప్పటివరకు కనీస మరమ్మత్తులు గాని, అదనపు వసతులు గాని కల్పించలేకపోయారని తెలిపారు. ఆర్టీసీ కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంజనేయులు తో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని తెలిపారు.

## పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరం

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 2, (జనంసాక్షి)**పిల్లలకు మానసిక ఆరోగ్యము అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలోని జిల్లా అదనప కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్య శాఖ అధికారులతో కలిసి కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలలో మానసిక పరివర్తన కలుగజేయడం, ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయడం, పౌష్టికాహారము, జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోవడం అలవాటు చేయాలని తెలిపారు. మానసిక ఆరోగ్యంలో భాగంగా ఎలాంటి సందేహాలున్న 14416 నంబర్ లో సంప్రదించినట్లయితే ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురవుతున్నా, పరీక్షలకు భయపడుతున్న ఉచిత కౌన్సిలింగ్ ద్వారా టెలిమేడ్ మానస్ కార్యక్రమంలో భాగంగా సేవలు పొందవచ్చని తెలిపారు. 8 ఆర్ బి ఎస్ కే బృందాల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలలో పరీక్షలు జరిగే కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలను ప్రదర్శించడం జరుగుతుందని, విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా. ఏ ప్రసాద్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, సంపత్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లాలోని ఆర్ బి ఎస్ కే వైద్యులు పాల్గొన్నారు

## భీమా చెక్కు అందజేత

**దస్తూరాబాద్, మార్చి 2 (జనంసాక్షి)::**మండల కేంద్రానికి చెందిన తులసి ఆంజనేయులు అనే వ్యక్తి అనుకోకుండా మృతి చెందడంతో సోమవారం కడం ఎస్బిఐ బ్యాంకు వద్ద ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజనం పతకం ద్వారా మంజూరైనా 2 లక్షల చెక్కును బ్యాంకు మేనేజర్ సంతోష్ బాధిత కుటుంబానికి అందచేసారు. బ్యాంక్ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ ఖాతాదారులు ప్రతి ఒక్కరు ఎస్బిఐ పాయింట్ లో గాని బ్యాంకులో గాని ఈ బీమాను పొందవచ్చని తెలిపారు. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు వయసు గలవారు ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకంకి అర్హులని ఆయన అన్నారు. సంవత్సరానికి కేవలం 436 కట్టినట్టయితే, కట్టిన వ్యక్తి మరణించినట్లయితే నామినికి రెండు లక్షల రూపాయలు వస్తాయని ఆయన తెలిపారు. ఒకసారి బీమా పొందిన వ్యక్తి కాతలో డబ్బులు ఉంటే చాలు బ్యాంకు వారే రెన్యువల్ చేసుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ శంకర్, సీనియర్ అసోసియేట్ గంగాధర్, ఫీల్డ్ ఆఫీసర్ దినాకర్, వినియోగదారుల సేవా కేంద్రం నిర్వాహకులు గట్టు సత్యం, బ్యాంకు సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.



## టేకుమట్ల మండల వ్యాప్తంగా ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు



**టేకుమట్ల మార్చి 02 జనంసాక్షి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల వ్యాప్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయ శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించిన టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులుఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ నాయకుల తో కలసి మాట్లాడుతూ శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి,శాసనసభ గౌరవాన్ని కాపాడిన ఆదర్శ నాయకుడిగా గుర్తింపు పొందారు.మంథని నియోజకవర్గం నుంచి పలు మార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అంకితభావంతో సేవలు అందించారు. అనంతరం శాసనసభ స్పీకర్గా బాధ్యతలు స్వీకరించి సభా పరిపాలనలో నిష్పక్షపాత ధోరణి ప్రదర్శించారు.ఆయన సరళ జీవన శైలి, నిబద్ధత,ప్రజల పట్ల ఉన్న అనురాగం గురించి ప్రస్తావినీచారు.యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.×దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా ఆయన ఆశయాలు,సిద్ధాంతాలు స్ఫూర్తిగా నిలిచి సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని పార్టీనాయకులు ఆకాంక్షించారుదేశం గర్వించేదగ్గ గొప్ప నాయకుడు మన ప్రాంతవాసి కావడం మనందరికీ గర్వకారణమని తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్.సంగి రవి.గునిగంటి మహేందర్.సర్పంచులు నాంపల్లి వీరేశం.పొన్నం సాంబయ్య.మండల నాయకులు వంగ నరేష్.అల్లం ఓదెలు.కొడగని అనిల్.నూనెటి రమేష్.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరి అనిల్.నాయకులు మారం శ్రీకాంత్.పేసరు విఘ్నేష్.కేతిరి శ్రీనివాస్.పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు.తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతి పత్రం



### ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు డిమాండ్

**హనుమకొండ ప్రతినిధి మార్చి 2 (జనం సాక్షి)** :హనుమకొండ నగరంలో ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేట్ కార్పొరేటు జూనియర్ కళాశాలలకు కొమ్ముకాస్తున్న హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి ని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ హనుమకొండ నగరంలో ప్రభుత్వ అనుమతులు లేని చాలా ప్రైవేటు కార్పొరేట్ జూనియర్ కళాశాలల లు ఉన్నాయన్నారు ఒక్క బ్రాంచ్ పర్మిషన్ తో 8 ,9 బ్రాంచ్ లు పెట్టి నడిపిస్తున్నారు అన్నారు ఆ కళాశాలలో ఫైర్ సేఫ్టీ గ్రౌండ్ సరైన భవనాలు లేవన్నారు అలాగే అకాడమీ ల పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా ఐఐటి నీట్ ఫౌండేషన్ అనే కొత్త కొత్త పేర్లతో కూడా జూనియర్ కళాశాల లు ఏర్పాటు చేసుకొని నడిపిస్తున్నారన్నారు అకాడమిక్ ఇయర్ స్టార్ట్ కాకముందే అడ్మిషన్లు చేసుకుంటున్నారు అన్నారు ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఎన్ని ప్రమాదాలు జరిగినా విద్యార్థులకు ఎన్ని ఇబ్బందులు అయినా కూడా ఏ ఒక్కరోజు కూడా హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి పోయి చూసిన పాపన పోలేదన్నారు వారికి ఇష్టం వచ్చినట్టు కాలేజీ యజమాన్యాలు లక్షల్లో వేల్లో విద్యార్థులను ఇబ్బందులు పెడుతూ విద్య ను ఒక వ్యాపారంగా మార్చుకొని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు ఈ సమస్యల పై హన్మకొండ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సదరు అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్ జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరీ సాయి కుమార్ మల్లేష్ రాహుల్ నాగరాజ్ అనూప్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు 5వ తెలంగాణ ప్రత్యేక పోలీస్ బెటాలియన్లో ఘనంగా నిర్వహణ

**మార్చి 2 (జనం సాక్షి) :గోవిందరావుపేట.** చల్వాయి .ఈ రోజు 5వ బెటాలియన్లో ప్రముఖ ప్రజానాయకుడు శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు గారి జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ప్రజాసేవలో చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన ఆదర్శాలు, విలువలు మరియు ప్రజాసేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అధికారులు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమాండెంట్ గారు మాట్లాడుతూ, శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు గారు ప్రజల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడని, ఆయన ఆశయాలను అందరూ తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని సూచించారు.కార్యక్రమంలో బెటాలియన్కు చెందిన అదనపు కమాండెంట్ సీతారాం, అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ కుమార్, ఆర్ ఐ లు స్వామి, శ్రీనివాసచారి, సాయిబాబు, వెంకటేశ్వర్లు, అధికారులు, జవాన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొని శ్రీ దుద్దిల్ల శ్రీపాదరావు గారికి ఘన నివాళులు అర్పించారు.



## మున్సిపాలిటీలో వీధులన్నీ శుభ్రంగా ఉండాలి

### మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)**మున్సిపాలిటీలో వీధులన్నీ శుభ్రంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో కార్మికులు పనిచేస్తున్న ఏరియాలోఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ సిబ్బంది వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని, దీంతో పాటు దోమల నివారణకు కృషి చేయాలని ఆయన సూచించారు.

# కళా రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

## పీఎన్ఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టెపాక రవి



**హనుమకొండ ప్రతినిధి మార్చి 2 (జనం సాక్షి)** :సమగ్ర సాంస్కృతిక విధానం కావాలని, కళా రంగంలో నున్న సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టేపాక రవి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రజానాట్యమండలి కళాకారులు తమ ఆటపాట దూం దామ్ లతో ప్రజలను చైతన్యం చేసి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి కళాకారులను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులకు అరకొర ఉద్యోగాలు ఇచ్చి నిజమైన కళాకారులను గుర్తించకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు.అలాగే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారుల ఉద్యోగాలు భర్తీ చేయకుండా, అదేవిధంగా కళాకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా చిన్నచూపు చూస్తున్నదని, ఏదైనా ఒక దేశ సాంస్కృతిక జీవనశైలి ఆ దేశపు సాంస్కృతిక రంగాన్ని తెలియ చెప్పుతుందని, ఆనాటి నుండి వస్తున్న సాంప్రదాయ కళా సంపద ఎంతో ఉంది శ్రమజీవుల జీవితాల నుండి ఉద్భవించిన జీవితం అని, జానపద కళలు మనకు వారసత్వంగా వచ్చాయని, అందుకే తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో వివిధ రంగాల కళాకారులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి అందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, క్రీడారంగంలోని క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా ఉన్నట్టుగానే కళాకారులకు కూడా ఉద్యోగాల్లో సాంస్కృతిక కోటా కింద ఉద్యోగాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు పెండ్యాల గట్టయ్య, తాటికాయల మమత, భూషణం, రొంటాల దేవా, కరుణాకర్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం

## ఉప సర్పంచ్ సప్పిడి సంజన రెడ్డి



**జనం సాక్షి.). 02.03.26. గోవింద రావుపేట** పసర గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం విద్యుత్ ఘాతానికి రెండు కుటుంబాలు దగ్ధం కాగా ప్రమాద బాధితులను ఆదుకుంటామని ఉపస ర్పంచ్ సంజన రెడ్డి అన్నారు. సోమ వారం రెవెన్యూ అధికారులు ఆర్ఐ సునీల్ మరియు జిపిఓ సాంబశివరావు లతో కలిసి అగ్ని ప్రమాద సంఘటనను అడిగి తెలుసుకుని పంచినామా నిర్వహించారు. ఈ సందర్భంగా సంజన మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి రెండు కుటుంబాల బాధితులు సర్వస్వం కోల్పోవడం జరిగిందన్నారు. ప్రమాద బాధితులైన రాంబాబు రవి లను ఆదుకుంటామని ప్రభుత్వపరంగా అన్ని రకాల సహకారం అందేలా చర్యలు చేపడతామని అన్నారు. రెవెన్యూ అధికారుల చొరవతో తాత్కాలిక సహాయంగా ఇరు కుటుంబాలకు 30 కిలోల రైస్ అందించడం జరిగిందని, ఆర్థిక సహాయంగా రెండు రోజుల్లో బాధితుల ఖాతాలో సుమారు 3000 రూపాయలు జమ అవుతాయని అన్నారు. ప్రమాద బాధితులకు ఇందిరమ్మ గృహాలు అదే విధంగా మంత్రి సీతక్కతో మాట్లాడి ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ బాదావత్ నీలా సైదులు



**మరిపెడ మార్చి 2 (జనంసాక్షి)**మరిపెడ మండలం, గిరిపురం గ్రామం లోని అంగనవాడి -2 కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బాదావత్ నీలా సైదులు, సూపర్వైజర్ రాణి మరియు కార్యదర్శి లావణ్య గార్లు కలిసి తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, హాజరు నమోదు, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు విద్యా కార్యక్రమాలు వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం గర్భిణీ స్త్రీలకు అందుతుందనే అంశాన్ని పరిశీలించారు. మరింత మెరుగుదలకు అవసరమైన సూచనలు చేశారు. పిల్లల ఆరోగ్యం మరియు అభివృద్ధి విషయంలో ఎలాంటి లోపాలు ఉండకూ డదని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి టీచర్ పట్ల రాధ, సిబ్బంది ఉమా,మాజీ ఉపసర్పంచ్ సుమలత ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పిల్లలకి పౌష్టిక ఆహారం అందించాలి



**ఏటూరు నాగారం మార్చి 02 (జనం సాక్షి).**ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం కోయగూడ గ్రామ పంచాయతీ లోని లంబాడి తండా అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ పోరిక సరిత, పరిశీలించి అంగన్వాడీ టీచర్ రాజ్యలక్ష్మి తో, కలిసి కేంద్రంలోని సదుపాయాలని పరిశీలించి పిల్లలకి బాలామృతం,పౌష్టిక ఆహారం నిరంతరం అందించాలని చెప్పారు..అంగన్వాడీ లో విద్యుత్, మంచి నీరు, టాయిలెట్ సౌకర్యాలు లేవని, భవనానికి చిన్నపాటి మరమ్మతులు చేయాలని అంగన్వాడీ టీచర్ రాజ్యలక్ష్మి ,సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు దీనిపై స్పందించిన సర్పంచ్ వెంటనే మంచినీరు, విద్యుత్ కలెక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. మిగిలిన సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అంగన్వాడీ భవనానికి అవసరమైన మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

## ఘనంగా శ్రీపాద రావు 89 వ జయంతి



**మల్హర్,మార్చి 02(జనంసాక్షి)**రాష్ట్ర రాజకీయాల్లో, మంథని నియోజకవర్గంలో శ్రీపాద రావు అందించిన సేవలు చిరస్మరణీయం అని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి,మాజీ ఎం పిపి మాలహల్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. సోమవారం శ్రీపాద రావు 89 వ జయంతి సందర్భంగా మండలంలోని పెద్దతుండ్ల, ఎడ్ల పల్లి, అడువాలపల్లి, గాదంపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు మండల రాహుల్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, మెటీరియల్, పెన్నులు, ప్లేట్లు పంపిణీ చేసి స్వర్గీయ శ్రీపాద రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి శ్రీపాద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రైడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత నాయకులు శ్రీపాద రావు అని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, సర్పంచ్ లు బండారి యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుభంద సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తాటి కృష్ణవేణి నీ సత్కరించిన ఎంపీడీవో వైష్ణవి

**గంగారం మార్చి 2 (జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంతిరుమలగండి గ్రామపంచాయతీ నుండి జాతీయ స్థాయి క్రికెట్ క్రీడకు ఎంపికైనటువంటి తాటి కృష్ణవేణి కి గంగారం మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వైష్ణవి, తిరుమలగండి సర్పంచ్ కృష్ణారావు, పంచాయతీ కార్యద ర్శి గోపీచంద్ మరియు ఎంపీపీ ఎస్ స్కూల్ ప్రధానో పాధ్యా యుడు ఆనందరావు, సెహగల్ కమ్యూనిటీ మొబైల్ కవిత గ్రామపంచాయతీ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది ..ఆర్థిక ప్రోత్సాహకంగా7,000 నగదును ఇవ్వడం జరిగింది.





# పంచాయితీ రాజ్ చట్టం పై అవగాహన పెంపొందించుకోవాలి



**పాలకుర్తి, మార్చి 02 (జనంసాక్షి)** పంచాయ తీరాజ్ చట్టంపై వార్డు సభ్యులు అవగాహన పెంపొందిం చుకో వాలని ఎంపీడీవో వేదవతి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు.పంచా యతీరాజ్ చట్టం, వార్డు సభ్యుల విధులు, బాధ్యత లు, గ్రామసభల నిర్వహణ, పంచాయతీ సమావేశాలు, పారిశుద్ధ్యం, ప్రజా రోగ్యం, ఉపాధి హామీ పథకం, జనన, మరణాల నమోదు, ఆర్థిక అభివృద్ధిలో గ్రామపంచాయతీల పాత్ర తదితర అంశాలపై వార్డు సభ్యులకు శిక్షణ అందించారు అనంతరం శిక్షణ పొందిన వార్డు సభ్యులకు ధృవపత్రాలు అందించారు. ఈ సందర్భంగాఎంపీడీవో మాట్లాడుతూ వార్డు సభ్యులు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలంటే వార్డు సభ్యుల సహకారం ఎంతో అవసరం అన్నారు.

# రాష్ట్ర క్రీడా పాటశాలల్లో ప్రవేశాలకు ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం



**ములుగు బ్యూరో,మార్చి02(జనం సాక్షి):** టిజిఎస్ఎస్ హకీంపేట స్పెషల్ ఆఫీసర్ ఆదేశముల ప్రకారము తెలంగాణా లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ హైదరాబాద్, రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్,రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ ఆదిలాబాద్ స్కూల్స్ లలో 4వ తరగతిలో ప్రవేశాల కొరకు 20 మంది విద్యార్థులు (10 బాయ్స్ ఒ 10 గర్ల్స్) ప్రతి యొక్క స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు అంతర్జాలంలో దరఖాస్తులు స్వీకరిస్తారు. నిర్దేశిత పరీక్షలో నెగ్గితే మెరిట్ ప్రకారం క్రీడా పాటశాలలకు ఎంపిక చేస్తారు.విద్యార్థులు 2017 సెప్టెంబర్ 1వ తేది నుండి 2018 ఆగష్టు 31వ తేది మధ్యలో జన్మించిన వారు అర్హులు.ఈ నెల 26వ తేది నుండి మార్చ్ 4వ తేది వరకు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను.దీనిలో విద్యార్థులకు 3 భాగాలు గా సిస్టం లో ఎంపిక కాబడతారు.వీటి ఎంపిక షెడ్యూల్ ఈ క్రింది విధముగా ఉన్నాయి.ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లివఎబతిబివ:బిణబబ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని లో ఫిబ్రవరి 26 నుండి మార్చి 4వ తేదీ వరకు)మండల లెవెల్ సెలెక్షన్స్ 13వ తేదీ నుంచి 17వ తేదీ మార్చి 2026 వరకు నిర్వహించబడును. డిస్ట్రిక్ట్ లెవెల్ సెలెక్షన్స్ 28వ తేదీ మార్చి నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించబడును. స్టేట్ లెవెల్ సెలెక్షన్స్ ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే 01వ తేదీ వరకు నిర్వహించబడును.కౌన్సెలింగ్ తేదీ 13 మరియు 14వ మే 2026 వరకు ఉండును. విద్యార్థులు తీసుకురావాల్సిన ముఖ్య పత్రములు వయస్సు స్టడీ సర్టిఫికేట్ , బర్త్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్,5 పాస్ ఫోటోలు, ప్రోగ్రెస్ రిపోర్ట్ థర్డ్ క్లాస్, ఆధార్ కార్డు, కమ్యూనిటీ సర్టిఫికెట్ కావున జిల్లా స్థాయిలో మెరిట్ సాధించిన బాల బాలికలను రాష్ట్ర స్థాయి ఎంపికలో పాల్గొనవలసి ఉంటుంది. అని జిల్లా క్రీడల అధికారి బి.రామ్ మోహన్ క్రీడలపై ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

### సద్గురు పూలాజి బాబా మందిర

# నిర్మాణానికి భూమి పూజ



**సారంగాపూర్, (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం కౌట్ల బి గ్రామం శాంతినగర్ కాలుని లో ఆంధ్ ఆదివాసులు ఆరాధ్య గురువు సద్గురు పూలాజి బాబా మందిర నిర్మాణానికి భూమి పూజ డిసిసిబి డైరెక్టర్ ఐర నారాయణ రెడ్డి,ఉపసర్పంచ్ ఇప్ప శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీపీ అట్ల మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా కొబ్బరి కాయ కొట్టి చిత్రపటానికి పూలమాల వేసి భూమి పూజ చేశారు. ధ్యాన మందిరం ఉంటే యువత మద్యం మాంసం చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆధ్యాత్మికంగా సన్మార్గం లో వెళ్ళాలని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లోకండే యశ్వంత్ రావ్, వార్డ్ మెంబర్ సాయవ్వ, సరక్క ,రాజారెడ్డి,సాయికృష్ణ,శ్రీకాంత్, దోడన్న,బట్టు సాయన్న,డీలర్ భూమన్న, ఆదివాసి మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ మున్సిపల్ నూతన పాలకవర్గ

### బాధ్యతల స్వీకరణలి



**ఆసిఫాబాద్, మార్చ్ 2(జనంసాక్షి):** ఆసిఫాబాద్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్‌లు ఈరోజు అధికారికంగా తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి సమక్షంలో, మున్సిపల్ కమిషనర్ గజానంద్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ లతో పాటు కౌన్సిలర్లు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మీ తో పాటు మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, పాల్గొని నూతన బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ




**పరకాల, మార్చి 2 (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ఆధ్వర్యంలో సిపిఎం నాయకుడు రైతు మనోహర్ జ్ఞాపకార్థం పరకాల ఎమ్మార్వో విజయలక్ష్మి చేతుల మీదుగా 40 మంది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, కంపాస్‌లు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మార్వో విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఫైనల్ ఎగ్జామ్‌లో బాగా రాసి స్కూలుకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎగ్జామ్ రాసే ముందు విద్యార్థులు భయానికి గురికాకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దామోదర్, గర్ల్స్ హై స్కూల్ ఇంచార్జ్ పద్మజ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షు డు బొచ్చు కళ్యాణ్, మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, జిల్లా కమిటీ సభ్యుడు సాల్మన్ రాజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరిన పదవ తరగతి ప్రశ్న పత్రాలు

- స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన అధికారులు
- పదోతరగతి పరీక్షల చీఫ్ సూపరిం డెంట్‌లు
- యాకూబ్ రెడ్డి, రామచందర్



**చెన్నారావుపేట,(జనంసాక్షి):** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు పదవ తరగతి వార్షిక పరీక్షల ప్రశ్న పత్రాల సెట్ 1 పేపర్లు చేరుకున్నట్లు పదవ తరగతి పరీక్షల చీఫ్ సూపరిం డెంట్‌లు యాకూబ్ రెడ్డి, రామచందర్ లు తెలిపారు. పదవ తరగతి సెట్ 1 పరీక్ష పత్రాలను రూట్ ఆఫీసర్లు, చీఫ్ సూపరిం డెంట్ లు, డిపార్ట్ మెంట్ ఆఫీసర్లు, పోలీస్ సిబ్బంది, ఎస్కార్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో సోమవారం భద్రపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్ రెడ్డి, ఏఎస్ఐ లక్ష్మణా మూర్తి, రూట్ ఆఫీసర్లు కొర్ర సారయ్య, చరణ్ సింగ్, డిపార్ట్ మెంట్ ఆఫీసర్‌లు కిషోర్, అశోక్, చెన్నారావుపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, ఉపాధ్యాయులు రవి, సంతోష్, సీఆర్పీ సంపత్, ఆఫీసు సిబ్బంది గుల్లపెల్లి రాజశేఖర్, పోలీస్ సిబ్బంది, ఎస్కార్ట్ సిబ్బంది, పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద మహా అన్నదానం



**వరంగల్ ఈస్ట్, మార్చి 02 (జనంసాక్షి):** శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయం లో దివి 24-2-2026 నుండి 1-3-2026 వరకు జరిగిన బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 1-00 గంటల నుండి అన్నదానం నిర్వహించామని శ్రీ వారి ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు గందె గోవింద రాజులు తెలిపారు. అన్నదానం ను 28 వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ప్రారంభించారు. ఇందులో సేవా సమితి కార్యదర్శి గుమ్మడవెల్లి సత్య నారాయణ రావు కోశాధికారి రవ్వ కృష్ణ మూర్తి, సభ్యులు గందె నవీన్ ,అశోక్, నూక సందీప్, పాలరపు కృష్ణమూర్తి, రేపాల సురేష్, జూలూరి పెద్ద పున్నారావు, జూలూరి కిరణ్, బెలిదే వెంకటేశ్వర్లు, అకినేపల్లి మల్లికార్జున్, ఉప్పల మల్లికార్జున్ మరియు ఆలయం లోని మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో ముందస్తు హెూలీ సంబరాలు

**సారంగాపూర్, (జనంసాక్షి) :** స్థానిక సారంగాపూర్ మండలంలోని వింధ్యా,నేతాజీ, వివేకానంద, లోటస్, భారతి, వాణి స్కూల్లో ముందస్తు హెూలీ సంబరాలు చేసుకోవడం జరిగింది విద్యార్థులకు ఉపాధ్యాయులు పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.సహాజ సిద్ధమైన రంగులు వాడాలని గుడ్లు వంటివి వాడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధిలో పాలకవర్గ సభ్యులు భాగస్వామ్యం కావాలి

- చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట శివానంద్, మాస్టర్ ట్రైనర్ గొడిశాల వికాస్ గౌడ్
- వార్డు సభ్యులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం




**చెన్నారావుపేట, మార్చి 2 (జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధిలో పాలకవర్గ సభ్యులు భాగస్వామ్యం కావాలని చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట శివానంద్, వార్డు సభ్యుల శిక్షణ మాస్టర్ ట్రైనర్ గొడిశాల వికాస్ గౌడ్‌లు అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మొదటి విడతలో భాగంగా 16 చింతల తండా, చెరువు కొమ్ము తండా, పాపయ్యపేట, భోజేర్వు, అమృతండా, ధర్మ తండా, పుల్లయ్యబోడు తండా, చెన్నారావుపేట, జోజిపేట నారాయణ తండా, తిమ్మరాయిని పహాడ్ గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వార్డు సభ్యులకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధిలో సంపూర్ణ భాగస్వామ్యం అయ్యే విధంగా శిక్షణ ఉంటుందన్నారు. విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి పలు సూచనలు, సల హాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు బాదావత్ నిట్టు, మహమ్మద్ హుస్సేన్, సుధాకర్, పలు గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సైన్స్ ప్రాజెక్టులు అభినందనీయం

### సీఐ అజయ్ కుమార్



**ఖానాపూర్ మార్చి 02 (జనంసాక్షి):** విద్యార్థిని విద్యార్థులు సిద్ధం చేసిన సైన్స్ ప్రాజెక్టులు అభినందనీయమని, ఆలోచింపదగ్గమని సీఐ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అలాగే 11వ వార్డు కౌన్సిలర్ రాజురా సత్యం చిన్నారుల సైన్స్ ప్రాజెక్టులను సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా చిన్నారులు అతిథులను పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలుకగా పాఠశాల కరస్పాండెంట్ పడాల ప్రభాకర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ మహాజన్ జితేందర్ గుప్తా తో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వర్గీయ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

## శ్రీ పాద నీసేవలు శిరస్మరణీయం



మహదేవపూర్ ,మార్చి 2 (జనం సాక్షి) . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని మండల కేంద్రంలో శ్రీపాదచౌరస్తా వద్ద స్వర్గీయ మాజీ శాసనసభ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసినారు.మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉన్న శ్రీపాదరావు విగ్రహానికి పూలమా పూలమాలవేసి శ్రీ పాదరావు అమరహే హనీ నినాదాలు చేసి నివాళులర్పించారు.మహదేవపూర్ సామాజిక ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. శ్రీపాద జయంతి సందర్భంగా మహదేపూర్ మండల కేంద్రానికి చెందిన 13వ వార్డు సభ్యులు పోటు శైలజ . వంశీకృష్ణ బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. మాజీ శాసనసభ స్పీకర్ గా ఉన్న సమయములు శ్రీపాదరావు మంథని నియోజకవర్గంలోని మండలాలలో అభివృద్ధి పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన చేసిన మహనీయులు శ్రీపాదరావు అని ఆయన చేసిన సేవలను ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సర్పంచులు సీనియర్ నాయకులు.మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీటీసీలు ఉప సర్పంచులు వార్డు సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు . యూత్ నాయకులు కార్యకర్తలు మైల నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.



**ములుగు బ్యూరో,మార్చి02(జనం సాక్షి):-**మార్చి14వ తేదీ నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అధ్యక్షతన జిల్లాలోని లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి వివిధ శాఖల అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని విద్యార్థులకు పరీక్ష రాయడానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు.పరీక్ష కేంద్రంలోనికి ఏ అధికారికి కూడా సెల్ ఫోన్ తో అనుమతి లేదని, పరీక్షా కేంద్రం సందర్శించడానికి వచ్చిన అధికారులు ఎవరైనా కూడా వారి యొక్క మొబైల్ ఫోన్లు పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసినటువంటి క్లాక్ రూమ్ వద్ద డిపాజిట్ చేసిన అనంతరం మాత్రమే పరీక్షా కేంద్రంలోకి వెళ్లాలని సూచించారు.చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు కూడా సెల్ ఫోన్ తీసుకు రాకూడదని తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్ ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఇద్దరు సిబ్బందిని ఉంచాలని, పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రం పరీక్షా కేంద్రానికి తీసుకు వెళ్లేటప్పుడు,పరీక్ష అనంతరం సమాధాన పత్రాలను పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసే సమయంలో తప్పకుండా పోలీస్ సిబ్బంది సమక్షంలోనే జరగాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని,పరీక్షా కేంద్రాల పరిసరాలలో పరీక్ష నిర్వహణ సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని అన్నారు. పరీక్ష సమయంలో ఎమ్మార్వోలు పరీక్షా కేంద్రాన్ని సందర్శిస్తారని డిటి స్థాయి అధికారులు సెట్టింగ్ స్క్వాడ్ గా ఉంటారని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎంతో పాటుగా మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. రూరల్ వాటర్ సప్లై, జిల్లా పంచాయతీ అధికారులు సంయుక్తంగా పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయాలని, పంచాయతీ శాఖ పరీక్షా కేంద్రాలను శుభ్రపరిచి సిద్ధంగా ఉంచాలని అన్నారు.ఆర్టిసి పరీక్ష కేంద్రాల వైపు పరీక్ష ప్రారంభానికి గంట ముందు, పరీక్ష అనంతరం గంట తర్వాత కూడా బస్సులు సరిపడా నడపాడాలని ముఖ్యంగా కన్నాయిగూడెం నుండి ఏటూరు నాగారం వైపు,మంగపేట నుండి రాజుపేట సెంటర్ వైపు, అలుబాక నుండి వెంకటాపురం వైపు,ధర్మవరం నుండి వాజేడు పరీక్షా కేంద్రానికి, బీరెల్లి,కాటాపూర్ నుండి తాడ్వాయి పరీక్షా కేంద్రం వైపు, పత్తిపల్లి, దేవగిరి పట్నం నుండి ములుగుకి, ములుగు నుండి మోడల్ స్కూల్ బండారుపల్లి పరీక్ష కేంద్రాలకు విద్యార్థుల సంఖ్యకు సరిపడా బస్సులు విధిగా సమయానుగుణంగా నడపాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడగా సమావేశానికి డిపిఓ,ఎలక్ట్రిసిటీ అధికారి, మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్,ఆర్టీవో, పోలీస్ డిపార్ట్మెంట్ నుండి సిఐ,ఆర్టీసీ అధికారులు, రూరల్ వాటర్ సప్లై అధికారి,డిటిఓ కార్యాలయ సిబ్బందితో పాటుగా ఏసిజిఈ వినోద్ కుమార్,కోఆర్డినేటర్లు రాజు, శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ అనంతరం కుటుంబ సభ్యులతో గడపండి



## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో, మార్చి 02 (జనం సాక్షి)** పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల కోసం సమయం కేటాయించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల శనివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్ స్పెక్టర్లు సిద్దయ్య, సాంబారెడ్డి కనకచంద్రం, సయ్యద్ చాంద్ పాషా,లింగారెడ్డి,రాజు ఆర్.ఎస్.ఐ మహమూద్, ఏ. ఆర్. ఏ. ఎస్. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్ళు రమేష్, రాములు వున్నారు.ఈ సందర్భంగా అదనపు సీపీ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్,ఆర్. ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాల సమస్యల పరిష్కారానికై చలో భూపాల్ పల్లి



**మహదేవపూర్: మార్చి 2( జనం సాక్షి )** .డిటిఎఫ్ మండల కమిటీ అధ్యక్షులు మడకమధు ఆధ్వర్యంలో కేజీబీవీ పాఠశాల సమస్యల సాధనకై బుధవారం భూపాల పల్లికలెక్టరేట్ కార్యాలయంవద్ద జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం ఆర్సీ మహదేవపూర్ . కేజీబీవీ పాఠశాలవద్ద ఉపాధ్యాయులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ. ఈనెల 4 బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమీపంలో జరిగే కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదివి విద్యార్థుల తోపాటు అధ్యాపకులు ఇతర సిబ్బంది సమస్యలతో సతమతమవుతున్నారని సమాన పనికి సమాన వేతనం అని చట్టం చేసిన ప్రభుత్వాన్ని చట్టాన్ని అమలు పరచడం లేదన్నారు. కేజీబీవీ గెస్ట్ టీచర్లకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని 28 రోజుల సమ్మె కాలపు వేదనాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ సమస్యల పరిష్కారానికి పోరాటం ఏకైక పరిష్కారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు డిడిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి ప్రభాకర్ రెడ్డి. రాజయ్య. శ్రీనివాస్. సమ్మయ్య. వెంకటేశ్వర్లు .కిరణ్ కుమార్. వీరేశం .అంజనేయులు.సరిత. దేవి. కళ్యాణి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ఆఫీస్‌లో శ్రీపాదరావు జయంతి వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభాపతి, స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు 89 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ శ్రీపాదరావు శాసనసభ్యుడిగా, సభాపతిగా ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సభను నిష్పక్షపాతంగా, గౌరవప్రదంగా నడిపి అధికార, విపక్షాలకు సమాన న్యాయం చేసిన నాయకుడిగా చరిత్రలో నిలిచారని తెలిపారు. శాసనసభ గౌరవం, నియమావళి పటిష్టతకు ఆయన చేసిన సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. ప్రజల సమస్యలను శాసనసభలో బలంగా ప్రస్తావిస్తూ, సరళ జీవనం, విలువల రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన మహనీయుడిగా ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ రత్నం, వెల్ఫేర్ ఆర్ఐ పూర్ణచందర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్ లను తనిఖీ చేసిన సర్పంచ్



**గూడూరు,మార్చి02(జనంసాక్షి):**గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గూడూరు పట్టణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం 1,2 సెంటర్ల ను సోమవారం సందర్శించి రికార్డులను పరిశీలించిన గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్.అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న వసతులను పరిశీలించి పిల్లలకు అందించే పౌష్టిక ఆహారం,వండిన వంట పదార్థాలను పరిశీలించి, పిల్లలకు సంబంధించిన మెనూ ఆహార సంబంధిత వస్తువులు దుర్వినియోగం కాకుండా పిల్లలకి టైం ప్రకారం ఆహార పదార్థాలు అందజేయాలని అంగన్వాడీ టీచర్లకు సూచించిన మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వంకుడోత్ సునీత కోమ్మలు నాయక్.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ చంటి స్వామి, పేరాల సురేందర్,అంగన్వాడీ సూపర్ వైజర్ కళావతి, అంగన్వాడీ టీచర్స్ జక్కుల మంగమ్మ,రమ,తదితరులు పాల్గొన్నారు.....

# చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

## సర్పంచ్ గద్దకుమార్ స్వామి



భీమదేవరపల్లి:మార్చి 02 (జనం సాక్షి)నేటి బాలలే రేపటి పౌరులని, చిన్నారులను చిన్నప్పటి నుంచే ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిదని గ్రామ సర్పంచ్ గద్దకుమార్ స్వామి తెలిపారు. మండలంలోని కొప్పూరు గ్రామ అంగన్వాడి కేంద్రంలో సోమవారం నమోదైన చిన్నారులు,గర్భిణీలు, బాలింతలకు బాలామృత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దకుమార్ స్వామి,ఉప సర్పంచ్ మిరియాల రాణి రాజు కలిసి బాలామృతాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల పెరుగుదల దశలో సరైన పోషకాహారంఅందించడం ఎంతో ముఖ్యమని అన్నారు. బాలామృతం తీసుకోవడం ద్వారా చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా మూడు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా బాలామృతం అందించాలని తల్లులకు సూచించారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రతి నెల హెల్త్ కార్డుల్లో చిన్నారుల ఆరోగ్య వివరాలను నమోదు చేసి వారి ఎదుగుదల, ఎత్తు-బరువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోషకాహార లోపం రాకుండా అంగన్వాడి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్లను అంగన్వాడి టీచర్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రత్నకుమారి,అంగన్వాడి టీచర్ మణెమ్మ ఆశ కార్యకర్త కొమ్ముల స్వరూప,ఆయా కృష్ణవేణి ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి,గడిపె వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 65 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆయా దరఖాస్తులను అధికారులు పరిశీలించి, జాప్యం చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్డీఓ హరికృష్ణ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకున్న దివ్యాంగులు

## యుడిఐడి సదరం క్యాంపుకు హాజరుకావాలి

జనగామ ప్రతినిధి,మార్చి 2(జనంసాక్షి): జనగాం జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవ లో యూడిఐడి వెబ్సైట్ లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత కోరారు. ఈనెల 6వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం6,9, 11,12,13,18,24,25,26,30వ తేదీలలో ఆర్థో, దృష్టి , వినికిడి లోపం,మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్ లచే క్యాంపులు నిర్వహించబడు తుందన్నారు. కొత్తవి 292ఉండగా, రెన్యూవల్ 136 ఉన్నాయని మొత్తంగా 428మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్ బుకింగ్ కు మీ సేవ లో రూ. 35 లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్ లో 40 శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్ కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్ కార్డు ఫోటో మీసేవ రసీదు తో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు.ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9866460830ను సంప్రదించాలన్నారు

# మహిళల హక్కుల సాధికారత కొరకు ఉద్యమిద్దాం

### పసి పిల్లలపై జరుగుతున్న హింస ను వ్యతిరేకించండి

### ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి




హనుమకొండ ప్రతినిధి మార్చి 2 (జనం సాక్షి) :సమాజంలో మహిళల హక్కులే మానవ హక్కులుగా ప్రకటించి ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలకు భాగస్వామ్యం కల్పించినప్పుడే సమాజాభివృద్ధి, మహిళల సాధికారిత సాధించబడుతుందని ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సదా లక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం ఎన్ఎఫ్ఐడబ్ల్యు హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాలసముద్రంలోని మహిళా సమాఖ్య జిల్లా కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాస మల్ల దీన అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సనాతన ధర్మం పేరుతోటి మహిళలకు హక్కులు లేకుండా చేసి దోపిడి పాలకవర్గాలు మహిళా శక్తిని నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారీ దోపిడీ పాలకవర్గాలని నిర్మూలించడం ద్వారానే శ్రామికజీవుల హక్కులతో పాటు మహిళా హక్కులు సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ గ్రామాలలో మంచినీరు దొరికే పరిస్థితి లేదు కానీ మద్యం ఏరులై పారుతుందని, మద్యం మత్తులో మహిళలపై హింస, వేధింపులు పెరిగిపోతున్నాయని, చిన్న వయసులోనే మహిళలు వితంతువులుగా మారుతున్నారని, మహిళలకు హింసకు కారణమైన బెల్ట్ షాపులను నిషేధించాలని, మద్యాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పెన్షన్లు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, భూమి లేని నిరుపేదలకు పక్కా ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, గోపాల్ పూర్ గ్రామ సర్పంచి కర్రె లక్ష్మి, విద్యార్థి నాయకురాలు జ్యోతి, సలాకుల స్వరూప, మంగా, తిరుమల, ఉమా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య గురుకుల కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### కుటుంబ సభ్యుల డిమాండ్



మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి 2 (జనం సాక్షి): కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాల)లో చోటుచేసుకున్న ఘటన జిల్లావ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని దివ్యశ్రీ చౌహాన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు సమాచారం.విద్యార్థిని తండ్రి కిషన్ జిల్లా కలెక్టర్ గారికి లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేస్తూ, గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న కొంతమంది ఔట్సోర్సింగ్ సిబ్బంది విద్యార్థులను అసభ్యకర పదజాలంతో తిడుతూ, అవమానకరంగా ప్రవర్తిస్తూ మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.పాఠశాలలో నెలకొన్న ఈ విధమైన అనారోగ్యకర వాతావరణం కారణంగా తన కుమార్తె తీవ్ర మానసిక వేదనకు గురై ఈ దురదృష్టకర నిర్ణయం తీసుకుందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, గౌరవం, మానసిక ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని వారు పేర్కొన్నారు.ఈ ఘటనపై పూర్తిస్థాయి, నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు కౌన్సెలింగ్ సౌకర్యాలు కల్పించాలని, ఔట్సోర్సింగ్ సిబ్బంది నియామకాలు చర్యలు చేపట్టాలని నవ తెలంగాణ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు డిఎస్ వీరేష్ నాయక్ విద్యార్థి, తెలుగు నాడు విద్యార్థి సమైక్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధరావత్ సుభాష్ నాయక్, డిమాండ్ చేశారు.అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాలల్లో ఫిర్యాదు పరిష్కార కమిటీలు (గ్రీవాన్స్ రెడ్రెస్సల్ కమిటీస్) ఏర్పాటు చేసి, విద్యార్థుల సమస్యలను సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు .విద్యాసంస్థలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా నిలవాలి గానీ, భయాందోళనలకు వేదికలు గా మారకూడదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జిల్లా అధికా రులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు లేనిపక్షంలో తమ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# మాజీ స్పీకర్ శ్రీపాదరావుకి ఘన నివాళి



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 02(జనంసాక్షి) :కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నితికా పంత్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ సభాపతి దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా వారి ఫోటో కు పూలమాల వేసి, వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాదరావు శాసనసభ్యుడిగా, సభాపతిగా ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. సభను నిష్పక్షపాతంగా, గౌరవప్రదంగా నడిపి అధికార విపక్షాలకు సమాన న్యాయం చేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. శాసనసభ గౌరవం, నియమావళి పటిష్టతకు ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని తెలిపారు. అలాగే ప్రజల సమస్యలను శాసనసభలో బలంగా ప్రస్తావిస్తూ, సరళ జీవనం మరియు విలువల రాజకీయాలకు ప్రతీకగా నిలిచిన నేతగా ఆయనను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ అడ్మిన్ వామన మూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, తదితర జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు సేవలకు ఘన నివాళులు అర్పించారు.

## పరీక్షల ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులు టెలి మానస్‌ని ఉపయోగించుకోవాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రథోడ్**



**మహబూబాబాద్ బ్యూరో, మార్చి 02(జనం సాక్షి):** ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని విద్యార్థుల మానసికపరిస్థితులపై తగిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రథోడ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో జరిగిన ఘటనల దృష్ట్యా పరీక్షల సమయంలో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, విషాదకరంగా, కొందరు ఆత్మహత్య చర్యలకు పూనుకుంటున్నారని ఇలాంటి ఘటనలు జరగకుండా సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టెలి మానస్ అనే సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ టెలీ మానస్ అనేది ఉచిత టెలి -మానసిక ఆరోగ్య సేవ అని, 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు.. పరీక్షల గురించి ఒత్తిడికి లోనవుతున్న విద్యార్థులు, ముఖ్యంగా వారి తల్లిదండ్రులు సమాజాన్ని ఎదుర్కోవడంలో ఈ టెలీ మానస్ సహాయం అవసరమని భావించి విద్యార్థులతో పాటు మానసిక ఒత్తిడికి గురయ్యే ప్రతి ఒక్కరికి ఈ సేవలుఅందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ టెలి మానస్ ను సంప్రదించినప్పుడు వారికి నచ్చిన భాషలో పలకరిస్తారని అప్పుడు వారు శిక్షణ పొందిన మానసిక ఆరోగ్య నిపుణులతో కనెక్ట్ చేస్తారని, వారు వారి సమస్యలను వినడానికి తగిన మార్గదర్శకత్వం మద్దతును అందించడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ నిపుణుల్లో మానసిక వైద్యులు, క్లినికల్ సైకాలజిస్టులు, వివిధ మానసిక ఆరోగ్య సమస్యలను నిర్వహించడంలో బాగా ప్రావీణ్యం ఉన్నమానసిక నర్సులు ఉంటారని తెలిపారు. టెలి మానస్ కేవలం హెల్ప్ లైన్ మాత్రమే కాదని ఆపదలో ఉన్న వారికి రక్షణ కవచం అన్నారు. టెలి మానస్ మానసిక ఆరోగ్యం చుట్టూ ఉన్న కళంకం, విస్తృత సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగాపెట్టుకుందన్నారు. విద్యా పరమైన, గోప్యమైన మద్దతును అందించడం ద్వారా భయపడకుండా సహాయం కోరేందుకు మరింత మంది విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. అంతిమ లక్ష్యం విద్యార్థులు తమ మానసిక క్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడానికి శక్తి వంతంగా సహాయక వాతావరణంలో సృష్టించడం అన్నారు. కేవలం పరీక్ష ఫలితాలు మాత్రమే వారి భవిష్యత్తును నిర్మించలేమని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. పరీక్షలతోసంబంధం లేకుండా విద్యార్థులు ఎదుర్కొనే ఏమైనా సవాళ్ల లో వారికి సహాయం కావాలంటే లేదా ఎవరితోనైనా మాట్లాడి వారికి మద్దతు నిచ్చే వ్యక్తులు, వనరులు అందుబాటులో ఉన్నాయనటానికి టెలీ మానస్ ను సంప్రదించడానికివెనుకాడ వద్దని తెలిపారు. టెలి మానస్ హెల్ప్ లైన్ నెంబర్ 14416 అని తెలిపారు. ఇంతే కాకుండా తీవ్రమైన ఆందోళనకు గురయ్యే విద్యార్థులను వారి తల్లిదండ్రులు మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గలమానసిక వైద్యులను సంప్రదించి సేవలు పొందగలరని వారు తెలిపారు. పరీక్షల్లో ఫెయిల్ కావడం తప్పు కాదుఆత్మహత్యకు సంబంధించినతప్పని ఈ సందర్భంగా జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారిపేర్కొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు



**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

**మంచిర్యాల ప్రతినిధి ,మార్చి 2, (జనంసాక్షి)**మహిళలలో గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ఇతర అధికారులతో కలిసి గర్భాశయ క్యాన్సర్ నిర్మూలన సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గర్భాశయ క్యాన్సర్ అంతం చేసేందుకు ప్రభుత్వం నడుము బిగించిందని, ఇందులో భాగంగా జిల్లాలో 14 సంవత్సరములు నిండిన 15 సంవత్సరంలో లోపు ఉన్న బాలికలకు సుమారు 8 వేల 184 మంది బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఒక డోసు ఎడమ చేతికి ఇచ్చిన తర్వాత చూపుడు వేలికి గుర్తింపు కోసం ఇంకు పెడతారని, వివరాలను యూవిన్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమము 3 నెలల పాటు కొనసాగుతుందని, తర్వాత ఈ కార్యక్రమమును జాతీయ టీకాల కార్యక్రమంలో కలపడం జరుగుతుందని తెలిపారు. వ్యాక్సిన్ వేయించుకునే పిల్లలు, ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పేరెంట్స్ టీచర్ సమావేశం నిర్వహించి, ఈ వ్యాక్సిన్ ఉపయోగం వివరములు తెలియజేసిన తర్వాత వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, వ్యాక్సిన్ తీసుకునే పిల్లలు ఖచ్చితంగా టిఫిన్ / భోజనం చేసి రావాలని తెలిపారు. టీకా తీసుకున్నాక అరగంట పాటు వ్యాక్సిన్ కేంద్రంలోనే ఉండాలని, వ్యాక్సిన్ తీసుకోవడం పూర్తిగా స్వచ్ఛందమని, అనారోగ్యంతో ఉన్నా, అలర్జీలు ఉన్నా వ్యాక్సిన్ వేయరని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పిపి యూనిట్లలో, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, వైద్యాధికారుల ఆధ్వర్యంలో టీకా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇంటర్ విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల అనుసంధానంతో, స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమమును చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా. ఏ ప్రసాద్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మణస్వామి, పద్మ, డి పి హెచ్ ఎన్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ ఉన్నత పాఠశాలలో హోలీ సంబరాలు



**నిర్మల్ బ్యూరో, మార్చి02(,జనంసాక్షి)** విజయ ఉన్నత పాఠశాలలో హోలీ పండుగను విద్యార్థులు ,ఉపాధ్యాయులు కలిసి సోమవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణం వివిధ రంగులతో కళకళలాడింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మంచిరాల నాగభూషణం, ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ ఐక్యతకు, స్నేహభావానికి ప్రతీక అని,ప్రేమ రంగు,నవ్వుల రంగు,ఆనంద రంగు ప్రతి ఒక్కరి జీవితాన్ని నింపాలని, భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఒకరికొకరు గౌరవంగా వ్యవహరించాలని ప్రకృతికి హాని చేయని రంగులను మాత్రమే ఉపయోగించాలని కోరారు. .విద్యార్థులు సహజ రంగులతో ఒకరికొకరు రంగులు వేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. హోలీకి సంబంధించిన పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సభ్యులు సీరం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు , విద్యారులు పాల్గొన్నారు.

## యూరియా బస్తాల కొరకు ఎదురుచూపులు

### అల్లాడిపోతున్న రైతులు



**ఏటూరునాగారం,మార్చి 02(జనంసాక్షి).** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చుట్టూ పక్కనే ఉన్న గ్రామాల రైతులు యూరియా బస్తాలు దొరక్క ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టపాస్ బుక్కులు ఆధార్ కార్డులు పట్టుకొని ఎదురుచూస్తున్న రైతులు యాప్ లో బుక్ చేసుకున్నా గానీ యూరియా బస్తాలు లేవని లారీ లోడు రాలేదని పార్టీ లేజర్స్ యజమానులు చెబుతున్నారు. యూరియా బస్తాలు దొరక్క అల్లాడిపోతున్న రైతులు పార్టీలేజర్స్ చుట్టూ తిరిగి విసిగిపోతున్న రైతులు గ్రోమోర్ సెంటర్ ముందు పడిగాపులు కాస్తున్న రైతులు మాట్లాడుతూ, మిర్చి తోటల కైన వరి పొలాల కైన కావాల్సిన సదరు టైంలోనే యూరియా అందిస్తేనే సరి అయిన దిగుబడి వస్తుందని లేని యెడల సరైన దిగుబడి రాకా రైతులం నష్టపోతున్నమంటున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ యాప్ డౌన్లోడ్ అనేది విరమించుకొని రైతులకు సకాలంలో యధావిధిగా పాత పద్ధతిలో ఎరువులు అందించాలని మంత్రి సీతక్క వెంటనే స్పందించి సకాలంలో యూరియా బస్తాలు అందించేలా చర్యలు చేపట్టాలని, కోరారు. రైతులు చిట్టెం ఆదినారాయణ, సునార్కాని ఐలయ్య, బలిజ రఘు, ఆల్లి రఘు, తదితర రైతులు కోరుతున్నారు.

## బాల్య వివాహ నిర్మూలన ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**నిర్మల్ రూరల్,మార్చ్2(జనం సాక్షి)**జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు.బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో "బాల్య వివాహ రహిత భారత్"కార్య కమంలో భాగంగా ఈ ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రచార రథం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలు, విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.18 సంవత్సరాల లోపు బాలికలకు 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు పిల్లల ఆరోగ్యం,విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు.బాల్య వివాహాల నివారణకు ప్రజలందరూ బాధ్యతగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ శరత్ కుమార్, రాజు,బాలల పరిరక్షణ అధికారి మురళి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వహీద్,చైల్డ్లైన్ కోఆర్డినేటర్ గంగాధర్, మిషన్ శక్తి సిబ్బంది,విజన్ సంస్థ సిబ్బంది,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలు పొందినవారు క్రమశిక్షణతో తమ విధులు నిర్వర్తించాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ బ్యూరో,మార్చ్ 2(జనం సాక్షి)**కారుణ్య నియామకాలు పొందిన ఉద్యోగులందరూ క్రమశిక్షణతో తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కారుణ్య నియామకాలు పొందిన 18 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియామకాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.వివిధ కారణాల వల్ల గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.ఏ స్థాయి ఉద్యోగమైనా బాధ్యతతో క్రమశిక్షణతో నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మొత్తం 18 మందిలో 13 మందికి జూనియర్ అసిస్టెంట్,4 మందికి ఆఫీస్ సబార్డినేట్, 1వ్యక్తికి కామాటి పోస్టులకు సంబంధించిన నియామక పత్రాలు అందజేశారు.నియామక పత్రాలు అందుకున్న వారు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్,ఆర్డీఓ రత్నకళ్యాణి,కలెక్టరేట్ ఏవో స్వాతి,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ అందజేత



**మహదేవపూర్‌మార్చి2 (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ఎన్కపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లుమంజూరైన లబ్ధిదారులకు సోమవారంరోజున ఎన్కపల్లి గ్రామసర్పంచ్ నిర్మలాదేవి.లక్ష్మణ్ యాదవ్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ కాఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్‌వాడు సభ్యులు పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ ఎర్రోళ్ల విజయ



**బచ్చన్నపేట మార్చి 2 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశవపూర్ గ్రామంలో సోమవారం సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎండాకాలం సందర్భంగా గ్రామంలోని కార్మికులు వ్యవసాయదారులు వాహదారుల దాహాన్ని తీర్చడానికి ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్పంచి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న సర్పంచిని స్థానిక ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే



**అసిఫాబాద్, మార్చి 2 (జనంసాక్షి):** వాంకిడి మండల కేంద్రంలో కోవ లక్ష్మి ఫౌండేషన్ మరియు డైలీ క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి. ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణను, క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే ఇలాంటి టోర్నమెంట్‌లు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం బ్యాట్ పట్టి స్వయంగా క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి.అహ్మద్, వాంకిడి సర్పంచ్ సతీష్, బి అరె ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, ప్రవీణ్ మాజీ సింగిల్ విండో చైర్మన్ జబరి పేంటు, బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు అజయ్ కుమార్, జబరి రవీందర్, పోటు శ్రీధర్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు,యువత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

- మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాలు, విద్యాసంస్థలను తనిఖీలు నిర్వహించాలి
- హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్ బ్యూరో, (జనంసాక్షి):** సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థలు, రెవెన్యూ) అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.అనిల్ కుమార్, తో కలిసి కలెక్టర్ ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే సత్వరమే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాలకు సిఫారసు చేసి సమస్య పరిష్కారం చేయుటకు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థలలో మండల ప్రత్యేక అధికారులు ప్రతి 15, రోజులు లేదా మాసంలో మూడు దఫాలుగా వారికి కేటాయించిన హాస్టళ్లో తనిఖీ చేసి విద్యార్థులతో స్వయంగా మాట్లాడి అందుతున్న మౌలిక వసతులు విద్యా బోధనల గురించి వివరాలు అడిగి తెలుసుకొని తనకు నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి విద్యా సంస్థలలో పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై ఎలాంటి జాప్యం లేకుండా సౌకర్యాలు కల్పించాలని, షెడ్యూలు ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని తెలిపారు, పదవ తరగతి పరీక్షలు వస్తున్న నేపథ్యంలో టైం టేబుల్ ప్రకారం ప్రత్యేక తరగతులు నిర్వహించి జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను తనిఖీ చేస్తూ అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశల్లో ప్రత్యేక చొరవ తీసుకొని లబ్ధిదారులకు తక్షణ సేవలను అందించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో ఈరోజు వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ఈ క్రింది విధంగా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. గార్ల మండలం బాలాజీ తండ పంచాయతీకి చెందిన భూక్య శాంతి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని సాంకేతిక కారణాలతో బిల్లు మంజూరు కావట్లేదని తన సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. మరిపెడ మండలానికి చెందిన గోలి మృత్యుంజయ తన ఇంటికి సమబంధించి పన్ను గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం చాలా ఎక్కువగా వచ్చిందని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని అన్నారు. మహబూబాబాద్ మండలం డి.ఎస్.ఆర్ జండాల తండ గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామ పరిధిలో 5 తండాలు ఉన్నాయని అట్టి తండాలకు మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని కోరారు.



మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన పి.సునీత ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశ నిర్మాణం బిల్లు మంజూరు చేయవలసిందిగా కోరి ఉన్నారు. బయ్యారం మండలం గౌరారం గ్రామానికి చెందిన వెంకటాద్రి తాను దీర్ఘకాలిక వ్యాది పక్షవాతం తో భాదపడుతున్నానని బతుకుదెరువుకు ఆధారం ఏమి లేదని వికలాంగుల పెన్షన్ ఇప్పించి ఆదుకోవాలని అన్నారు,బయ్యారం మండల కేంద్రాన్ని నియోజకవర్గంగా మార్చుటకు సిఫారసు చేయాలని, నియోజ కవర్గ సాధన కమిటీ సభ్యులు దరఖాస్తు చేశారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (107) దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి క్రిష్ణవేణి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, ఎక్సైజ్ ఎస్పి కిరణ్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి మరియన్న, ఎస్సీ, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్,అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఖబ్రస్తాన్ దారిని కొనసాగించాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** గణపురం మండలం చెల్పూర్ గ్రామ శివారులో ఉన్న ఖబ్రస్తాన్‌కు గతంలో ఉన్న దారిని యథావిధిగా కొనసాగించాలని మదీనా జామా మసీదు సభ్యులు కోరారు. సోమవారం మసీదులో వారు మాట్లాడుతూ చెల్పూర్ శివారులో 1.25 గుంటల ఖబ్రస్తాన్ భూమి ఉందని తెలిపారు. తమ పూర్వీకుల కాలం నుండి ఆ భూమిలో సమాధులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆ ఖబ్రస్తాన్‌కు, రైస్ మిల్లుకు వెళ్లే దారి నుండి సుమారు 10 మీటర్ల వెడల్పుతో దారి ఉందని వివరించారు. అయితే ఇటీవల భూమితో సంబంధం లేని కొందరు వ్యక్తులు అక్రమంగా ఖబ్రస్తాన్‌కు వెళ్లే దారిని మూసివేసి గోడ నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. దీంతో తమ పెద్దల సమాధుల వద్దకు వెళ్లడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మసీదు గ్రామ కమిటీ అధ్యక్షులు ఇమామ్, ఆయుబ్ ఖాన్, షఫీ, అక్బర్, అమ్జద్, ఖాదర్ పాషా పాల్గొన్నారు.

## ఇద్దరిపై కేసు నమోదు



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గంగారాం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు నెన్నెల ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత నెల 27న గంగారాం గ్రామ ంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని గుమాస గోవర్ధన్ ను అదే గ్రామానికి చెందిన వేల్పుల నరేందర్, సంకె శ్రీకాంత్ అనే వ్యక్తులు అతిగా మద్యం సేవించి ఆమ్లెట్ వేయాలని కోరగా గోవర్ధన్ షాపు ముసివేస్తున్నానని, తాను ఊరికి వెళ్లాల్సి ఉందని, సారీ నేను ఇప్పుడు చేయలేను అని చెప్పగా వారిద్దరూ గోవర్ధన్ ను బూతులు తిట్టి, షాపు లో ఉన్న ప్లాస్టిక్ టేబుల్ ను విరగొట్టి ఆమ్లెట్ వేయకుంటే నువ్వు ఉండవు, నీ హెూటల్ ఉండదు అని బెదిరింపులకు పాల్పడ్డారు. బాధితుడు గోమాస గోవర్ధన్ సోమవారం పిర్యాదు చేయగా వేల్పుల నరేందర్, సంకె శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ వివరించారు.

## 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు బ్యూరో, మార్చి02 (జనంసాక్షి):** 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 10వ తరగతి ఉత్తమ ఫలితాల సాధనపై విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖఅధికారులు,ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్జెక్టుల వారీగా విద్యార్థుల ప్రతిభను విశ్లేషించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా గణితం, సైన్స్,ఇంగ్లీషు వంటి ప్రధాన సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు సాధిస్తున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో రోజువారీ పరీక్షలు, వారాంత మోడల్ పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు.పరీక్షలు అంటే భయం కలగకుండా,ఆత్మవిశ్వాసంతో నిర్భయంగా వ్రాసేలా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ధైర్యం నింపాలని సూచించారు. తల్లిదండ్రులతో సమన్వయం పెంచి విద్యార్థుల హాజరు, అభ్యసన పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాను ఉత్తమ ఫలితాల సాధనలో ముందంజలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లాలోని పదో తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు పరీక్షలు సన్నద్ధం కావడానికి పలు సూచనలు,ఆల్‌ది బెస్ట్, శుభాకాంక్షలు తెలిపే విజయపథ సందేశ లేఖలను విద్యార్థిని విద్యార్థులకు అందచేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కొలిచిన వారికి కొంగుబంగారం... నక్కల గుట్ట నరసింహస్వామి...!





- **హోలీ పర్వదినం రోజున నరసింహ స్వామి జాతర ప్రారంభం...**
- **రెండు రోజులపాటు అత్యంత వైభోపేతంగా నిర్వహణ...**

**చెన్నారావుపేట, మార్చి 2 (జనం సాక్షి):** చెన్నారావుపేట మండలంలోని ఎల్లాయగూడెం శివారు 16 చింతల తండా గ్రామ శివారులోని గుట్ట పై వెలసిన నక్కల గుట్ట నరసింహస్వామి కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తున్నాడు. ప్రతి ఏడాది హోలీ పర్వదినం సందర్భంగా నక్కల గుట్టపై నరసింహ స్వామి జాతర అత్యంత వైభోపేతంగా ప్రారంభమవుతుంది. నేడు 3న మంగళవారం హోలీ పర్వదినం రోజు ఉదయం 9:50 గంటలకు నక్కలగుట్ట నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది. అలాగే గణపతి పూజ, పుణ్యావాచనం, కలిశ స్థాపన, పంచామృత అభిషేకం, తీర్థ ప్రసాద పంపిణీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సాయంత్రం జాతర ప్రారంభమై రెండు రోజులపాటు గుట్ట పై అంగరంగ వైభవంగా జాతర జరగనుంది. గ్రామంలోని గుట్ట పై జరిగే జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారు. మంగళవారం రాత్రి జాతర ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని 10న బుధవారం తెల్లవారుజామున బండ్లు తిరుగుట, స్వామివారికి అభిషేకం, మొక్కులు చెల్లించుకునుట తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని 16 చింతల తండ గ్రామ సర్పంచ్ బానోతు విక్రమ్, ఆలయ ప్రధాన అర్చకులు నాంపల్లి శ్రీనివాస్ లు తెలిపారు. ఈ జాతరకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలే కాకుండా సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ తమ మొక్కులు చెల్లించుకుంటారు.

**రెండు రోజులపాటు జాతర నిర్వహణ : బానోతు విక్రమ్, గ్రామ సర్పంచ్, 16 చింతల తండ.**



నక్కలగుట్ట నరసింహస్వామి జాతర రెండు రోజులపాటు అత్యంత వైభోపేతంగా నిర్వహించ నున్నాం. హోలీ పర్వదినం రోజున జాతర ప్రారంభమవుతుంది. చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు జాతరకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. హోలీ రోజున స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. జాతరలో ఏర్పాట్లన్నింటిని పూర్తి చేశామని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నరసింహ స్వామి వారికి మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.

# ఉరుములు, మెరుపుల నుంచి విద్యుత్ వ్యవస్థ రక్షణకు లైట్నింగ్ అరెస్టర్లు ఏర్పాటు



**ములుగు బ్యూరో,మార్చి02(జనం సాక్షి):** వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో మెరుపు,పిడుగుల కారణంగా విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మరియు సబ్‌స్టేషన్లకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు ములుగు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఏ.ఆనందం తెలిపారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను రక్షించేందుకు కీలక ప్రాంతాల్లో లైట్నింగ్ అరెస్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 36 లైట్నింగ్ అరెస్టర్లు పెట్టామని చెప్పారు.లైట్నింగ్ అరెస్టర్ అనేది మెరుపు పిడుగు వల్ల ఉత్పన్నమయ్యే అధిక వోల్టేజ్‌ను భూమిలోకి సురక్షితంగా మళ్లించే రక్షణ పరికరం అని వివరించారు . దీని ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు,స్విచ్‌గియర్ పరికరాలు,ఇతర విద్యుత్ యంత్రాంగం సురక్షితంగా ఉండి,విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గుతాయి పేర్కొన్నారు . మెరుపు కారణంగా కలిగే బ్రేక్‌డౌన్లు తగ్గే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.వినియోగదారులు కూడా వర్షాకాలంలో ఇంటి విద్యుత్ పరికరాలకు సర్జ్ ప్రొటెక్టర్లు వినియోగించడం,మెరుపు సమయంలో అనవసరంగా విద్యుత్ పరికరాలను తాకకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు.



# శ్రీపాదరావు ఆశయాలను కొనసాగించాలి

- **మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** శ్రీపాదరావు ఆశయాలను కొనసాగించాలని మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లు శ్రీపాద రావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ, కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బేస్మెంట్ లెవెల్ పూర్తి చేయని ఇళ్లను రద్దు చేస్తాం

- **ఎంపీడీవో వేదవతి**

**పాలకుర్తి. మార్చి 02 (జనంసాక్షి )** ఇల్లు లేని నిరు పేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేయకుంటే రద్దు చేస్తామని ఎంపీడీవో వర్కల వేదవతి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు ఈనెల 10వ తేదీ వరకు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తప్పకుండా ఏం మాత్రం బీస్మెంటు లెవెల్ నిర్మాణాలు చేపట్టిన వారు కూడా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. బేస్మెంట్ లెవెల్ వరకు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయకపోతే రద్దు చేస్తామన్నారు.

# శ్రామిక మహిళల ఉపాధిపై దాడిని ఎదుర్కోవాలి

- **పిఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆగబోయిన నర్సక్క పిలుపు**




**కొత్తగూడ, మార్చి2జనంసాక్షి:** మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం వర్ధిల్లాలి" అనే నినాదంతో ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు) రాష్ట్ర కార్యవర్గం ముద్రించిన గోడపత్రికను కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం (పాలడుగు కృష్ణ స్మారక భవనం) కిష్టాపురం గ్రామాల్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ ఆగబోయిన నర్సక్క మాట్లాడుతూ పోరాట స్ఫూర్తి మార్చి 8 అనేది కేవలం వేడుక కాదు, మహిళలు తమ హక్కుల కోసం, సమానత్వం కోసం, 8 గంటల పని దినం కోసం జరిపిన రాజీలేని పోరాటాల స్ఫూర్తి అని గుర్తుచేశారు.క్లారా జెట్కిన్ ఆశయాలు 1910లో క్లారా జెట్కిన్ ప్రతిపాదనతో ప్రారంభమైన ఈ పోరాట ప్రస్థానం, నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళా ఉద్యమాలకు దిక్సూచిగా మారిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మనువాద, కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల మహిళల ఉపాధి దెబ్బతింటోందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా కొనసాగించాలన్నారు. మహిళా, శిశు అక్రమ రవాణా, మద్యం, మాదకద్రవ్యాలను అరికట్టాలి.?పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు.సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలి.లైంగిక హింసకు వ్యతిరేకంగా, భూమి హక్కు కోసం మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు మండల కార్యదర్శి తోలెం నిర్మల, నాయకురాళ్లు రమ, సంధ్య, లక్ష్మి, సృజన, మల్లమ్మ, సౌజన్య, కవిత, జ్యోతి, స్వరూప, సుమలత పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు



**కాటారం మార్చి 2 (జనం సాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా కాటారం మండల కేంద్రంలోని శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, శాసనసభ గౌరవాన్ని కాపాడిన ఆదర్శ నాయకుడిగా గుర్తింపు పొందారు. మంథని నియోజకవర్గం నుంచి పలు మార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అంకితభావంతో సేవలు అందించారు. అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించి సభా పరిపాలనలో నిష్పక్షపాత ధోరణి ప్రదర్శించారు. నాయకులు తమ ప్రసంగాల్లో ఆయన సరళ జీవన శైలి, నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అనురాగం గురించి ప్రస్తావిస్తారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు స్ఫూర్తిగా నిలిచి సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని పలువురు ఆకాంక్షించారు. దేశం గర్వించేదగ్గ గొప్ప నాయకుడు మన ప్రాంతవాసి కావడం మనందరికీ గర్వకారణమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# క్లాస్మేంట్ మిత్రుల ఆర్థిక సహాయం



**గూడూరు,మార్చి02(జనంసాక్షి):** గూడూరు మండలం కేంద్రంలో జెడ్పిహెస్ఎస్ 2000-2001 క్లాస్మేంట్ మిత్రురాలైన బైరబోయిన సుహాసిని తల్లి అనారోగ్యంతో మృతి చెందాగా సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన క్లాస్మేంట్ మిత్రులు. అనంతరం 53,100 రూ,,లు ఆర్థిక సహాయం అందించి, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసాను కల్పించారు. తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లాస్మేంట్ మిత్రులు ఎండి నులేమాన్,గుండెబోయిన మల్లేష్ యాదవ్, బట్టు సురేందర్, మెరుగు మధుకర్, చిక్కుల నరేష్, మండల మల్లేష్, ఎస్కే చాంద్ పాషా, హెచ్ శివ,పాపాని శ్రీను, రాజేష్, సురేందర్,ఎస్కే సాయిని బేగం,వడ్లకొండ సునీత, శారద, కవిత,సావిత్రి, జయసుధ, లలిత,తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే వలన ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోండి

- **తహసిల్దార్ జాలీ సునీతారెడ్డికి ఇచ్చిన మెమోరండంలో సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు**




**మొగుళ్ళపల్లి, మార్చి 2 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మీదుగా వెళు తున్న నేషనల్ హైవే వలన గ్రామానికి గానీ, రైతులకు గానీ ఎలాంటి పంట నష్టం జరగకుండా తగిన చర్యలను తీసుకునేందుకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు తహసిల్దార్ జాలీ సునీతారెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా సోమవారం తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి మెమోరాండం సమర్పించారు. మొగుళ్ళపల్లి గ్రామ సమీపంలో చలివాగు ఉన్నందున నేషనల్ హైవేతో వర్షాకాలంలో చలివాగు ఉధృతంగా ప్రవహించడం వలన ఆ నీటి ప్రవాహంతో రైతుల పంట పొలాలు మునిగిపోవడమే కాకుండా..గ్రామం కూడా ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరికి ఏ నష్టం కలగకుండా ఉండాలంటే మోరీ పైపులతో కాకుండా పిల్లర్ల సహాయంతో నీటి ప్రవాహం పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# మేయర్ ని సన్మానించిన ఆర్ఎంపి పిఎంపి నాయకులు

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఆర్ఎంపీ,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ని,శ్రీరాంపూర్ పరిధిలో గల కార్పొరేటర్ల్ గుమ్మడి శ్రీనివాస్,వనపర్తి కేత,వేల్పుల రవీందర్ లను అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి వెంకటేష్,శ్రీరాంపూర్ ఆర్ఎంపి పిఎంపి సంఘం అధ్యక్షుడు ఎస్ సదానందం,ఉపాధ్యక్షులు పి,నాగేష్, ప్రధాన కార్యదర్శి డి.యుగేందర్,కోశాధికారి డి. సదానందం,సలహాదారు బి.అనిల్,సహాయ కార్యదర్శి ఎం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఆత్మకూర్

- 54 కోట్లతో ప్రతి ఇంటికి సోలార్ ఏర్పాటు
- గెలిచిన మూడు నెలల్లోనే 30 లక్షల రూ,సిసి రోడ్స్
- మరో 35 లక్షలతో ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ రోడ్లు
- 60 లక్షలతో ప్లాస్టిక్ చెత్త శుద్ధికరణ కేంద్రం...
- గ్రామపంచాయతీ నిధులతో డ్రైనేజీలు
- ఎమ్మెల్యే రేవూరి,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అండదండలతో ఆదర్శంగా అభివృద్ధి
- సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు



**ఆత్మకూర్, మార్చి 2 (జనం సాక్షి):** గతంలో చేసిన అభివృద్ధిని చూసి ఆత్మకూరు ప్రజలు ఆదరించి సర్పంచ్ గా రెండోసారి గెలిపించడంతో ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి రాష్ట్రానికే ఆత్మకూర్ ను ఆదర్శంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అభివృద్ధి చేస్తున్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ 35 లక్షలతో ఎస్సీ,ఎస్టి సబ్ ప్లాన్ రోడ్లు ,బీసీ కాలనీ, ముదిరాజ్ కాలనీలలో 30 లక్షలు జనరల్ ఫండ్ నుండి సిమెంట్ రోడ్లను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆత్మకూరు ప్రజలు ఆదరించి సర్పంచిగా పర్వతగిరి రాజును గెలిపించారు.ఎంతో కష్టపడి ప్రభుత్వం నిధులతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాన్ని రాష్ట్రానికే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దామని సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆదరించి రెండవసారి సర్పంచ్ గా గెలిపించడంతో మరింత బాధ్యతతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సహకారంతో 54 కోట్లతో ప్రతి ఇంటికి ఆత్మకూర్ గ్రామంలో సోలార్ విద్యుత్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయించామన్నారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ లేకపోవడంతో ఇబ్బంది లేకుండా 60 లక్షలతో ప్లాస్టిక్ చెత్త శుద్ధికరణ ప్లాంటును ఏర్పాటు చేయించామని అన్నారు. గ్రామపంచాయతీ నిధులతో పలు కాలనీలలో సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేపిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి అండదండలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ఆత్మకూరు గ్రామాన్ని జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆత్మకూర్ ప్రజల సహకారంతో ఆత్మకూరును ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరీ రాజు అన్నారు.

## డీసీఎంఎస్ సెంటరు నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

- సోమనపల్లి రైతుల డిమాండ్



**చెన్నూర్ మర్చి 2 (జనం సాక్షి) :** నిబంధనలకు విరుద్ధంగా యూరియా బస్తాలను పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్న డీసీఎంఎస్ సెంటరు నిర్వాహకుడిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున సోమనపల్లి గ్రామ రైతులు సోమనపల్లి రైతు వేదిక వద్ద ఆందోళన నిర్వహించారు. సెంటరులో 87బస్తాల నిల్వ ఉండగా యాప్ ద్వారా తాము యూరియా బుక్ చేసుకుని గ్రామంలోని డీసీఎంఎస్ సెంటరు వద్దకు యూరియా నిమిత్తం వెళ్లగా యూరియా అందుబాటులో లేదని నిర్వాహకుడు కల్లిబొల్లి కబుర్లు చెప్తున్నాడని, ఇదే విషయమై సంబంధిత అధికారులకు ఆదివారం రోజున పిర్యాదు చేయగా, విచారణ జరిపి సెంటరు నిర్వాహకుడిపై చర్యలు తీసుకొని రైతులకు యూరియా అందజేస్తామని నమ్మబలికి తనిఖీ చేయకుండా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ వ్యవహారం చూస్తుంటే సెంటరు నిర్వాహకుడితో అధికారులు చేతులు కలిపి తమను మోసం చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు రైతులు పేర్కొన్నారు. యూరియాను దొడ్డిదారిన అమ్మి రైతులను మోసం చేసిన సెంటరు నిర్వాహకుడిపై చర్యలు తీసుకొని తమకు యూరియా అందించేలా చూడకపోతే తాము ఉపేక్షించబోమని, తీవ్ర ఆందోళనలు చేపడతామని రైతులు అధికారులను హెచ్చరించారు.



### డి.శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

**ములుగు బ్యూరో,మార్చి02(జనం సాక్షి):** సోమవారం కలెక్టరేట్ లో డి.శ్రీపాదరావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనసభ సభాపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పనిచేసిన ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా ఆయన జయంతిని నిర్వహించడం గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు.ఆయన సేవలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో చూపిన అంకితభావం, ప్రజా సేవ పట్ల నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్,డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్,ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్,కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు,మంజుల, శివకుమార్, కలెక్టరేట్ పరిధిలోని కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఎల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**భీమదేవరపల్లి, మార్చి 02 (జనం సాక్షి) :** మండలంలోని కొత్తకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఎస్. ఎల్లయ్య మరణించి 11వ రోజు కార్యక్రమం సందర్భంగా రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి, ప్రస్తుత మున్సిపల్ కౌన్సిలర్ వర్ధిలేని రవీందర్ రావు ఉదారంగా 25 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. అలాగే రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం తరపున రూ.5,000 నగదు సహాయాన్ని ఎల్లయ్య భార్యకు వారి కుమారుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మార్త రవీందర్, కార్యదర్శి పేరాల లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ ఈవీఆర్ నరసయ్య, కోశాధికారి అల్లకొండ బాపురెడ్డి, పబ్లిసిటీ కార్యదర్శులు పోరేటి సమ్మిరెడ్డి, సిహెచ్ ఆగయ్యతో పాటు కమిటీ సభ్యులు మాడుగుల ఈశ్వరయ్య, డి.వై గౌడ్, ఎస్. ప్రభాకర్, పుల్ల స్వామి, టీ. కనకయ్య, సిహెచ్ ఆర్ మౌళి, జి.ఎస్ నందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు బ్యూరో,మార్చి02(జనం సాక్షి):** ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసేవిధంగా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి,సంపత్ రావు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 59 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 14,ఇందిరమ్మ ఇండ్లు 14,పెన్షన్ 14, ఉద్యోగల కల్పన 04,ఇతర శాఖలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం,పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు,హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లెవెల్ పూర్తి అయిన ఇళ్లను వెంటనే మిగతా పనులు పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని పనులు పూర్తయిన ఇండ్లను వారానికి 10 చొప్పున గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.



## చిన్నారి వైద్యానికి చేయూత

- 52 వేల రూపాయల సాయం

**బెల్లంపల్లి, మార్చ్ 2, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ రడగంబాల బస్తీకి చెందిన ఇప్ప భారతి – స్వామి దంపతుల కుమార్తె వైద్యానికి జనహిత సేవా సమితి సభ్యులు 52 వేల రూపాయల విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి అందించి చేయూతనందించారు. ఈసందర్భంగా జనహిత సేవాసమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ ఇప్ప భారతి – స్వామి దంపతులకు నెలలు నిండక ముందే పాప జన్మించి ఊపిరితిత్తుల సమస్య తో ప్రాణాపాయ స్థితిలో మంచిర్యాలలోని అవని పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.ఆ దంపతులు ప్రయివేటు ఉద్యోగం ద్వారా జీవనం సాగిస్తున్నారు. ఆ పేద కుటుంబానికి వైద్య ఖర్చులు ఆర్థిక భారం కావడంతో నాలుగు రోజుల చిన్నారిని కాపాడేందుకు జనహిత సేవా సమితి ద్వారా దాతల నుండి విరాళాలు సేకరించి సమకూరిన మొత్తం 52 వేల రూపాయల విలువైన చెక్ ను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమానికి పెద్ద మనసుతో నాలుగు రోజుల చిన్నారిని కాపాడేందుకు మేము సైతం ఉన్నామంటూ అతి తక్కువ సమయంలో పెద్ద మొత్తంలో సహకారం అందించిన దాతలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున జనహిత సేవా సమితి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి, ఉపాధ్యక్షులు హనుమాండ్ల రమాదేవి – శ్రీనివాస్, కందుల రాజన్న, సహాయ కార్యదర్శులు బియ్యాల గణేష్, గుమ్ముల చందు, గౌరవ సలహాదారులు సింగతి తిరుమల్, పూదరి నగేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు గాజుల కైలాష్, మోటపలుకుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి



**నస్పూర్ (జనంసాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ మంథని నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీపాదా రావు జయంతిని సింగరేణి శ్రీరాంపూర్ జీఎం కార్యలయంలో జీఎం శ్రీనివాస్ శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ శ్రీపాద రావు శాసనసభ్యునిగానే కాదు స్పీకర్గాను మంచి గుర్తింపుపొందారని,రాజకీయాల్లో అజాత శత్రువుగా పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజానేతగా గుర్తింపు పొందారన్నారు.సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి శాసనసభ్యునిగా మంథని నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జీఎం సత్యనారాయణ, ఎజీఎం(ఫైనాన్స్) సుమలత,డీవై పీఎం కిరణ్ కుమార్, సీనియర్ పీఓ లు మురళి, సురేందర్, ప్రశాంత్, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్,ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మ,సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి,ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ శ్రీనివాస్,గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి సందీప్,జీఎం కార్యలయం అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.